## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:294 | ఆదివారం , మే 25 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

» నీతి ఆయోగ్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీతో ప్రత్యేకంగా చర్చించారు.
» హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
» పట్టణాభివృద్ధి శాఖను మెట్రో అనుమతులకు ఆదేశించాలని కోరారు.



దిల్లీ:

నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు.



## దేశంలో కొత్త కొవిడ్ వేరియంట్లు.. వెల్లడించిన ఇన్సాకాగ్

కరోనా వైరస్ గురించి పూర్తిగా మర్చిపోతున్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా.. ఎల్‌ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి.

2లో..

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..

దిల్లీ: నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు . వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు.

2 లో

- పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ, 'ఆపరేషన్ సింధూర్'ను ప్రశంసిస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.
- 'వికసిత్ భారత్-2047' మరియు 'స్వర్ణాంధ్ర' పై నివేదికను సమర్పించారు.
- ఎన్డీఏ ప్రభుత్వంలో సాధించిన ప్రగతిని వివరించారు.
- దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జగద్గిరిగుట్ట ఎస్సై



మేడ్చల్ మల్కాజ్ :
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు ఓ ఎస్సై. పెళ్లిళ్లకు బ్యాండ్ వాయించే బ్యాండ్ ట్రూప్ నుంచిలంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు దొరికాడు. వివరాల్లోకి వెళితే..ఓ బ్యాండ్ ట్రూప్ నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్. బల్కంపేటకు చెందిన హరికమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యానికి హాజరై బ్యాండ్ వాయించారు.

## చిన్న వెంకన్న ఆలయంలో గ్రంథాలయం పై అధికారులు కన్ను తేడాగా పడింది ?



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి )మే 24 :**
ద్వారకాతిరుమలప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. భక్తులకు హిందూ సంప్రదాయ ప్రకారం సదుపాయాలు బాగా అందిస్తున్నారు. కొండపైన దేవస్థానం వారు గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయానికి ఇద్దరు వ్యక్తులను డ్యూటీ వేశారు. ఎనిమిదో తారీకు నుండి లక్ష్మీ నరసమ్మ ఒక షిఫ్ట్ గుమస్తా 15 రోజులు సెలవు తీసుకున్నారు.సెలవు కోసం ఆ షిఫ్ట్ డ్యూటీ గుమస్తా ఆలయ ఆఫీస్ వారి పర్మిషన్ తీసుకొన్నారా అనేది గ్రంథాలయం విభాగం సూపర్నెంట్ గిరిజారాణి కి తెలియాలి . పూర్తి వివరాల్లోకెళ్తే ఈ గ్రంథాలయంలో ఒక గుమస్తా ఓ మహిళ 15 రోజుల్లో ఒక 7 రోజులు మాత్రం పక్కన డార్మెటరీ లో పనిచేసే వారికి తాళాలు అప్ప చెప్పి డ్యూటీ విధులు ముగించడం జరిగినట్టు కొన్ని ఆరోపణలు, ఈలోగా ఆమె అప్పగించిన తాళం పోయింది, స్వామి వారి గ్రంథాలయం తాళము పోయింది , దేవస్థానం అధికారులు తాళాలు ఎందుకు పోయినవి అని ప్రశ్నించకుండా అధికారులు మరొక గుమస్తా విజయ కుమార్ కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. విజయ్ కుమార్ తెలిపిన ప్రకారం గ్రంథాలయం లో ఇద్దరు పని చేస్తాము, ఎవరి తాళములు వాళ్ళ దగ్గరే ఉంటాయి అని వివరించారు,

మిగతాది 2లో



## సిస్టర్ స్ట్రోక్‌తోనే కేటీఆర్ అలా మాట్లాడారు: మంత్రి సీతక్క

హైదరాబాద్:
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తాజాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. గోబెల్స్ ప్రచారంలో కేటీఆర్ ను మించిన వారే లేరని కౌంటర్ ఇచ్చారామె.శనివారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. "కవిత చెప్పిన దెయ్యం కేటీఆరే. సిస్టర్ స్ట్రోక్ తో కేటీఆర్ చిన్న మెదడు చిట్లింది. కాళేశ్వరంలో కమీషన్లు తిన్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందు హాజరయ్యేటప్పుడు ఎందుకు?. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోంది.

02

## 'బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది'



ఢిల్లీ:
బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఇంట్లో కంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతమవుతున్నారంటూ చెప్పుకొచ్చారు. కవిత ఎపిసోడ్ డైవర్ట్ చేసేందుకే తమపై ఆరోపణలు చేశారన్న మహేష్ గౌడ్.. పది సంవత్సరాల బీఆర్ఎస్ తప్పిదాలను కవిత ఎత్తి చూపిందన్నారు.బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదను కోసం హరీష్ రావు ఎదురుచూస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు" అంటూ మహేష్ గౌడ్ విమర్శలు గుప్పించారు."కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలి. పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే.. కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుంది. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదు" అంటూ మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది


» పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
» అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
» మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
» కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్



మిగతాది 2లో

# సంపాదకీయం

## శ్వేతసౌధంలో మళ్లీ 'పంచాయితీ'



అతిథుల్ని పిలిచి బహిరంగంగా వాగ్యుద్ధానికి దిగటం ఏ రకంగా దౌత్యనీతి అవుతుందో, దాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ నేర్చారో ఎవరికీ తెలియదు. కానీ ఆయన దాన్ని కొనసాగించదల్చుకున్నారని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో వైట్‌హౌస్‌లో తాజాగా సాగిన జగడం నిరూపిస్తోంది. మొన్న ఫిబ్రవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ ఇదే మాదిరి తగువు పెట్టుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధంలో తప్పంతా ఉక్రెయిన్‌దే అన్నట్టు తేల్చి, దాన్ని వెంటనే నిలిపేయాలని ఒత్తిడి తెచ్చారు.అడుగడుగునా అవమా నిస్తూ మాట్లాడారు. మళ్లీ మూణ్ణెల్లకు అదే వైట్‌హౌస్‌లో ట్రంప్ ఆ డ్రామాకే తెరతీశారు. నిజానికి ఇరు దేశాల అధినేతలు కలుసుకుని చర్చించినాక వారిద్దరూ కలిసి మాట్లాడే మీడియా సంయుక్త సమావేశం లాంఛనప్రాయమైనది. నాలుగు గోడలమధ్యా నిర్మొహమాటంగా మాట్లాడుకున్నా, వాదులాడుకున్నా... మీడియా సమావేశంలో పరస్పరం ప్రశంసించుకోవటాలు, రెండు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాల విశిష్టతను అతిగా చూపించుకోవటాలు జరిగిపోతాయి. ఇందువల్లరెండు దేశాల్లోనూ అధినేతలకు ప్రశంసలు దక్కుతాయి.కానీ ఇలాంటివి ట్రంప్‌కు పట్టవు. ప్రపంచానికి తాను మకుటంలేని మహారాజునని, ఎవరినైనా ఏమైనా అనగలనని అమెరికా శ్వేతజాతి ఓటరు మహాశయులకు ఆయన చెప్పదల్చుకున్నారు.అందుకే అతిథులుగా వచ్చిన అధినేతలను కెమెరాల ముందు ఇష్టానుసారం మాట్లాడటం అల వాటు చేసుకున్నారు. పోనీ ఆయన నిలదీస్తున్న అంశాలు గొప్పవేమీ కాదు. వాటిల్లో చాలామటుకు నకిలీవీ... నిరాధారమైనవీ. సామాజిక మాధ్యమాల్లో ఎవరెవరో పెట్టే తప్పుడు పోస్టింగులే వాటికి ఆధారం.ఉక్రెయిన్‌లో దేశాధినేతను మార్చి, ఆయన ద్వారా రష్యాను చీకాకుపెట్టి చివరకు అది రెచ్చిపోయి దాడిచేసే స్థితి కల్పించింది అమెరికాయే. అటు తర్వాత రష్యాను ప్రపంచంలో ఏకాకిని చేయటానికి ప్రయత్నించి, ఉక్రెయిన్‌కు పెద్దయెత్తున ఆయుధాలు అమ్ముకున్నది అమెరికాయే. నాటో దేశాలను సైతం ఈ రొంపిలోకి దించింది కూడా ఆ దేశమే. జో బైడెన్ హయాంలో ఇవన్నీ జరిగినట్టు తెలిసినా, ట్రంప్ ఏమీ తెలియనట్టు నటించారు. ఉక్రెయిన్‌నే వేలెత్తి చూపారు. ఇప్పుడు రాంఫోసాతో సైతం అదే తరహాలో వ్యవహారం నడిపారు.దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయుల ఊచకోత సాగుతున్నదనీ, వాటిల్లో చాలాభాగం బయటకు రావటం లేదనీ ట్రంప్ వాదించారు. ఒకప్పటి శ్వేతజాతి పాలనలో నల్లజాతీయులపై అఘాయి త్యాలు జరిగాయని ఒప్పుకుంటూనే ఇప్పుడు నల్లజాతి పాలనలో శ్వేతజాతీయుల్ని ఆ మాదిరేహింసిస్తున్నారని చెప్పుకొచ్చారు. మీ వద్ద ఆధారాలున్నాయా అని రాంఫోసా అడిగితే, లేవని అంగీ కరిస్తూనే ట్రంప్ ఒక వీడియో ప్రదర్శించారు. అందులో నల్లజాతి వామపక్ష నాయకుడు జూలియస్ మలేమా 'శ్వేతజాతి ఆఫ్రికన్లను హతమార్చండ'ంటూ నినాదాలిస్తున్న దృశ్యాలు కనబడ్డాయి. మొత్తం గంటసేపు జరిగిన ఈ మీడియా సమావేశంలో రాంఫోసా ఎక్కడా ఆవేశానికి పోకుండాఎంతో సంయమనంతో ట్రంప్‌కు జవాబిచ్చే ప్రయత్నం చేశారు.నిజానికి దక్షిణాఫ్రికాలో ఇప్పటికీ నాలుగింట మూడొంతుల వ్యవసాయ భూములు 8 శాతంకన్నా తక్కువ జనాభాగల శ్వేతజాతీయుల చేతుల్లో వున్నాయి. జనాభాలో 80 శాతంగా వున్న నల్లజాతీయులకు వ్యవసాయ భూముల్లో వాటా కేవలం 4 శాతం మాత్రమే. కానీ ట్రంప్ మాత్రం దక్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేతజాతీయుల భూముల్ని గుంజుకుని వాటిని నల్లజాతీయులకు పంచు తున్నదని ఆరోపించారు. శ్వేతజాతి దురహంకార పాలనలో నల్లజాతీయుల నుంచి అక్రమంగా చేజిక్కించుకున్న భూములు వెనక్కిప్పించాలని స్థానికులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా అక్కడి ప్రభుత్వం అంగీకరించటం లేదు.దానికి బదులు స్వచ్ఛందంగా అమ్మటానికి సిద్ధపడే శ్వేత జాతీయులకు పలు రాయితీలిస్తున్నది. శ్వేతజాతి రైతుల ఊచకోత సాగుతున్నదన్న ట్రంప్ వాదన కూడా పూర్తి అబద్ధం. నేరాల రేటు చూస్తే ప్రపంచంలోనే దక్షిణాఫ్రికా ముందుంది. అక్కడ సగటున రోజుకు 72 హత్యలు జరుగుతాయి. ఆరుకోట్ల జనాభాగల ఆ దేశంలో హతుల్లో అత్యధికులు నల్లజాతీయులు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం నిరుడు 26,232 మంది హత్యకు గురైతే అందులో కేవలం 8 మంది మాత్రమే శ్వేతజాతి రైతులు. వాస్తవాలు ఇవికాగా ట్రంప్ వైట్‌హౌస్ వేదికగా ఒక దేశాధినేతపై ప్రపంచమంతా చూస్తుండగా దబాయించటం ఎంత దారుణం!నిజానికి రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకోవాల్సినవి చాలావున్నాయి. శ్వేతజాతి రైతుల ఊచకోత ప్రచారాన్ని నమ్మటంతో బైడెన్ హయాంలోనే నిధులు ఆపేశారు. ట్రంప్ వచ్చాక 25 శాతం సుంకాల విధింపును ప్రకటించారు. ఆ దేశంలోని సహజ వనరులపై ట్రంప్ కన్నుపడింది. వీటిపై అర్థవంతమైన చర్చలు జరగకుండానే తప్పుడు ప్రచారంపై వాదులాట సాగింది. గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచ కోతపై ధైర్యంగా అంతర్జాతీయ న్యాయస్థానం తలుపుతట్టింది దక్షిణాఫ్రికాయే. రాంఫోసా అదృష్టం బాగుండి ట్రంప్‌కు ఆ సంగతి గుర్తురాలేదు. లేకుంటే మరింతగా విరుచుకుపడేవారు. వర్తమాన ప్రపంచంలో పలు దేశాధినేతలు తప్పుడు సమాచారాన్నీ, వదంతుల్నీ ప్రచారంలో పెట్టి అధికారంలోకొచ్చినవారే. ఈ ఎత్తుగడలే మరోసారి అందలం ఎక్కిస్తాయని... రాజ్యాంగాన్ని సవరించి మూడోసారి అధ్యక్షుడు కావాలని కలగంటున్న ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఇలాంటపుడు అమెరికాలో అడుగుపెట్టడానికీ, ట్రంప్‌తో చీవాట్లు తినటానికీ ఏ దేశాధినేతయినా ధైర్యం చేయగలరా?

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,మే24:**

పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు.

అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్అన్నారు.

# సిస్టర్ స్ట్రోక్‌తోనే కేటీఆర్ అలా మాట్లాడారు: మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదు" అని అన్నారామె. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. "ప్రజల తరఫున వారి సమస్యలను ఎమ్మెల్యేలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో ఈరోజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఈ భేటీలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి ఓ మార్గం చూపిస్తాం. అటవీ ప్రాంతాల్లోనీ ప్రజల అభివృద్ధికి అటవీశాఖ అధికారులు మానవీయ కోణంలో సహకరించాలి. కనీస సౌకర్యాలు కల్పించాలి" అని అన్నారామె.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జగద్గిరిగుట్ట ఎస్సై

మొదటి పేజీ తరువాయి

అయితే శబ్ధకాలుష్యానికి పాల్పడుతున్నారంటూ ఎస్సై శంకర్ బ్యాండ్ కు సంబంధించిన వాహనాన్ని సీజ్ చేశాడు. జగద్గిరి గుట్టకు చెందిన మధ్యవర్తి నాగేందర్ ను మధ్యవర్తిగా పెట్టుకొని బ్యాండ్ ట్యూప్ నుంచి 15వేలు లంచం డిమాండ్ చేశాడు. ఎస్సై వేధింపులు భరించలేక బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. శనివారం (మే24) ఉదయం బాధితుడు రూ. 15వేలు మధ్యవర్తి నాగేందర్ కు అందజేశాడు. నాగేందర్ ఆ మొత్తాన్ని ఎస్సై శంకర్?కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన ఎస్సై శంకర్, అతనికి సహకరించిన నాగేందర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# చిన్న వెంకన్న ఆలయంలో

## గ్రంథాలయం పై అధికారులు కన్ను తేడాగా పడింది ?

మొదటి పేజీ తరువాయి

దేవస్థానం వారు పోయిన తాళాలను గురించి ఎంక్వయిరీ చేయకుండా విజయ్ కుమార్ వద్ద తన డ్యూటీ తాళాలు తీసుకుని తాత్కాలికంగా విధులు ను నుంచి నిలుపుదల చేశారు.

దీనిపై ఆలయం ఈవో పూర్తి ఎంక్వయిరీ చేసి తగిన అధికారుల మీద కూడా చర్య తీసుకోవాలని తోటి ఉద్యోగస్తులుకోరుతున్నారు.

అయితే ఆలయం ఈవో తప్పు చేసిన వారిపై చర్యలు లేకుండా ఇటువంటి నిర్ణయంఎలా తీసుకున్నారా, అనేది వేచి చూడాలి.అసలు గ్రంథాలయం తాళాలు పోయినప్పుడు ఆలయం అధికారికి తెలియపరచకుండా వారి మీద చర్య ఎందుకు తీసుకోలేదు అనేది సూపర్నెంట్ మీద అనుమానాలు ఆరోపణలు వస్తున్నాయి ,సంబంధించిన అధికారులు తాళాలు పోయినయి అని బయట పెట్టకుండా ఈవోకు తెలియకుండా పక్క దారి నా తలుపులుఎలా ఓపెన్ చేశారు,

దీనిపై దేవస్థానం అధికారి ఈవో ఏం చర్య తీసుకుంటారో వేచి చూద్దాం.

మరిన్ని వివరాలతో తర్వాత భాగం

# దేశంలో కొత్త కొవిడ్ వేరియంట్లు.. వెల్లడించిన ఇన్సాకాగ్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది .ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.దిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

# కేరళను తాకిన రుతుపవానాలు

## 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి

## రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం

నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు ప్రజంటేషన్‌లోని వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు. చంద్రబాబు ప్రజంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కాయి.

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ AI వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ

# ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి నుంచి తీవ్ర గాయాలు

- ఎంజీఎం కు తరలింపు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 24 హుజురాబాద్**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన బాలగోని రాములు (చిన్న రాములు) ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి..వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజు పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన బాలగోని రాములు గౌడ్ 62 సంవత్సరాలు.. వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీసి చెట్టు నుండి కిందికి దిగుతున్న క్రమంలో జారి కిందపడి ప్రక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి.. హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.. బాలగోని రాములు కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని పెద్ద పాపయ్య పల్లె గ్రామ గౌడ సంఘం నాయకులు కోరారు..



# చిలుక వాగు ప్రక్షాళన పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే25)**

తాండుర్ పట్టణంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సరం లోపే చిలుక వాగు ప్రక్షాళన పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.సాయిపూర్ సమీపంలో నిర్మాణంలో ఉన్న డ్రైన్ పనులు పరిశీలించిన అనంతరం, గత పాలకుల నిర్లక్ష్యంతో పూడికకు నోచుకోని చిలుక వాగు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 16 కోట్ల రూపాయలతో చిలుక వాగు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అతి త్వరలో పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేసి ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.వీరి వెంట తాండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాలా,డిపిసిసి మాజీ అద్యక్షులు పట్లోళ్ల నర్సిములు,మాజి కౌన్సిలర్లు రాము,ప్రభాకర్ గౌడ్, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు

# శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పొనకల్ వాసి మృతి

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 24**

జన్నారం మండలంలోని పొనకల్ పట్టణ కేంద్రంలోని శుక్రవారం రాత్రి చెక్కపల్లి కుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోలి రాజన్న అనే వ్యక్తి మృతి చెందారని జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ తెలిపారు. అక్క పెల్లి గూడెం కి చెందిన గోలి రాజన్న (52) పొనకల్ పట్టణంలోని ఇనుపసామాను దుకాణంలో కూలీగా పనిచేస్తున్నారు ఎప్పటిలాగే శుక్రవారం రోజున సాయంత్రం 7. 30 సమయంలో షాపు పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా చెక్క పల్లి కుంట వద్ద రేండ్ల గూడ నుండి జన్నారం వైపు వస్తున్న ఏపీ 15 ఎ టి 0289 నెంబర్ గల ఆటో బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే పడిపోయాడు తలకు తీవ్ర గాయంతో ఉండడంతో బంధువులు అతడిని చికిత్స కోసం లక్షెట్టి పేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు



అక్కడి డాక్టర్లు రాజన్న ను పరీక్షించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. రాజన్న భార్య, గోలి కళావతి శనివారం రోజున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు జన్నారం ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు.

# బషీరాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ తాహెర్ బాండ్ నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



- గృహప్రవేశం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే25)**

బషీరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తాహెర్ బాండ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన అభినందనలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి తండ్రి పి విఠల్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్రెడ్డి విరితో పాటు మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, సింగ్ మాజీ కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రజాక్,సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, చంద్రశేఖర్రెడ్డి,చందుముదిరాజ్,నరేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**జన సముద్రం న్యూస్ మే 24 ఎల్కతుర్తి మండల్**

ఎల్కతుర్తి మండలం సర్కిల్ సెంటర్ వద్ద టి పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.సర్కిల్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి,అనంతరం ఎల్కతుర్తి బస్టాండ్ లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు



ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్( బక్కి) బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, మాజీ యూత్ మండల అధ్యక్షులు అంబాల స్వామి, బచ్చు బాపురావు, బావుపేట, వల్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవీందర్, కట్కూరి గౌతమ్, తంగేళ్లపల్లి కొమురయ్య, పున్నం చందర్, సీతార హొటల్ రమేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దిలీప్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 24**

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మహబూబూబాద్ జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్ మానవత చాటుకున్నారు, జరలిస్ట్ గా పనిచేస్తూన్న సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారు,దానిలో భాగంగానే స్థానిక చారిటబుల్ ట్రస్ట్ వారితో మాట్లాడి గ్రామపంచాయతీలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు, భేరా సొసైటీ ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారం తో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మహబూబూబాద్ జిల్లా, కురవి మండలం హరిదాసు తండా, బాలు తండా గ్రామ పంచాయతీలలో ఉచితంగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించినారు, తమ గ్రామాల్లోనే ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామపంచాయతీ ప్రజలు పోతులూరి దిలీప్ యాదవ్ కు మరియు బేర సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్ష శిబిర సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ పి ఆర్ ఓ సుమంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథక రక్షణకై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా కార్మికులు తరలిరావాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.24) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

వలసలను ఆపాలని,పనన్న చూపండి తిండన్న పెంటండని లక్షలాదిమంది వ్యవసాయ కార్మికుల దేశవ్యాప్త పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా కార్మికులు తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శనివారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికుల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొన్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ పేదలు కష్టజీవులు తమ జీవనోపాధి కోసం,చట్టాల కోసం,పని కోసం,భూమికోసం,భువ్వ కోసం పోరాడి హక్కులు,చట్టాలు సాధించుకుంటే కేంద్రంలోని ఈ మోడీ ప్రభుత్వం ఆహక్కులను,చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నారని విమర్శించారు.దేశానికి గ్రామ



సీమలే పట్టుకొమ్మలు గ్రామాలలో ఉన్న ప్రజలు ఆర్థికంగా బలపడితేనే ఈ దేశం ముందుకు పోతుందనే ఉద్దేశంతో ఆనాటి ప్రభుత్వము వందరోజుల పనిని తెస్తే ఈనాడు ఈ మోడీ ప్రభుత్వం దానిని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా కార్మికులందరూ ఐక్యంగా సంవత్సరానికి 200 రోజుల పని దినాలకోసం,రోజు కూలీ 600 రూపాయల కోసం,పెండింగ్ లో ఉన్న వేతనాల కోసం,నూతన జాబ్ కార్డుల కోసం,భార్య భర్తలకు గడ్డపార,తట్ట,పారా,కొడవలి,గొడ్డలి లాంటి పనిముట్లు కోసం,పనిచేసే దగ్గర త్రాగడానికి నీరు,నీడ కోసం టెంటు,ప్రమాదం జరిగినప్పుడు మెడికల్ కిట్టు కోసం,సమ్మర్ అలవెన్స్ ల కోసం,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీల కోసం,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాల కోసం,ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి యొక్క వేతనాలు పెంచుట కోసం,వాచర్లను,సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించి సంవత్సరం మొత్తం పనులు కల్పించడం కోసం,అర్హత కలిగిన వారికి ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ కోసం,ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు,పని చేయని రోజులలో నష్టపరిహారం చెల్లింపు కోసం, ప్రమాదంలో మరణిస్తే కనీసం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా కోసం,దరఖాస్తు పెట్టుకొని పని చూపని వారికి చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ సిలివేరు మహేందర్, ఉపాధి హామీ కార్మికులు గోపె రాజయ్య, కొంతం లత, చిన్నం శ్రీలత, సాలమ్మ, సరోజన, సుజాత, ఇందిర, సుబ్బురు కలమ్మ, సప్న, బీరమ్మ, రజిత, చింతల పద్మ, బాలలక్ష్మి, సిలువేరు జంగమ్మ, పొన్నాల శ్రీశైలం రెడ్డి, బాల్ రెడ్డి, బోనగిరి ఆంజనేయులు, గోపె నవనీత, మహేశ్వరి, లలిత, చిన్నం సుజాత, కడగంచి కల్పన, బాల్ద ఎల్లమ్మ,బసాని కలమ్మ, ఐలమ్మ, చింతల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విందులో పాల్గొన్న బిఎస్ఆర్ దంపతులు

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే25)**

పెద్దేముల్ మండలం రాంసింగ్ తాండలో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు (ప్రేమ్ కుమార్-సునిత) ను ఆశీర్వదించిన ఆర్బిఎల్ సీఈఓ బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి విరితో పాతు తాండూర్ డిపిసిసి మాజీ అద్యక్షులు పట్లోళ్ల నర్సిములు, తాంౖడ రాకేష్, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపాలన అధికారుల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.24**

మహబూబాబాద్, జిల్లా ఈ నెల 25 ఆదివారం జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జి.పి.ఓ పరీక్ష ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర లోని నోటీస్ బోర్డులో సీటింగ్ అమరికను పరిశీలించారు. ఈ సీటింగ్ అమరిక, తరగతి గదిలోని సీటింగ్ ఒకేలా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా చూడాలన్నారు. పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, స్థానిక ఎం.ఆర్.ఓ చంద్ర రాజేశ్వర్, పట్టణ సి.ఐ పి.దేవేందర్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, ఈ.డి.యం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్-2025 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 29 వ ర్యాంకు సాధించిన ప్రశాంతి స్కూల్ విద్యార్థిని వైష్ణవి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.24)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

అగ్రికల్చర్,హార్టీకల్చర్,వెటర్నరీ,డిప్లొమా కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించిన పాలిసెట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని తోటకూర వైష్ణవి రాష్ట్రస్థాయిలో 29వ ర్యాంకు సాధించింది.మే 13 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 276 కేంద్రాలలో నిర్వహించిన ఈ ఎంట్రెన్స్ పరీక్షకు 98,858 మంది హాజరయ్యారు.కాగా తోటకూర వైష్ణవి రాష్ట్రస్థాయిలో 29 వ ర్యాంకు,అర్పిత్ యాదవ్ కు 570 వ ర్యాంకు,ఈరబోయిన కళ్యాణి 1296వ ర్యాంకు,తోటకూర శ్రీవిద్య 1379వ ర్యాంకు సాధించడం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సీతారాం నగర్, బలరాం నగర్ లో దాదాపు 38 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్

**జనసముద్రం న్యూస్ ,మే 24**

ఈ రోజు మల్కాజ్గిరి డివిజన్ సీతారాంనగర్, బలరాం నగర్ లలో దాదాపు 38 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జి.హెచ్.ఎం.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. గతం లో రోడ్డు పై పొంగి పొర్లు తున్న మురుగు నీటి నివారణకు, వాటర్ వర్క్స్ ద్వారా ఇదే స్థలంలో భూగర్భ డ్రైనేజీ వెయ్యడం జరిగింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో మురుగు నీరు బైటకు రావడం ఆగడం తో అదే స్థలం లో సీసీ రోడ్డు పనులను మొదలు పెట్టడం



జరిగింది. మల్కాజ్గిరి డివిజన్ సమగ్ర అభివృధికి పూర్తి స్థాయిలో పాటు పడుతునందుకు ఈ సందర్భంగా స్థానికులు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ను అభినందించారు. సమస్య తీవ్రత వల్ల ప్రత్యేక నిధుల ద్వారా ఈ పనులను చేపడుతున్నట్లు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు, ఇందుకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషయిన్ రాష్ట్ర కార్యదర్శి ఇలాంబర్తి ( %xూూ% ) గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఏ.ఈ నవీన్,రమేష్, శ్యామల, ప్రేమ్, రవి, బన్ సోడే, సూరజ్ సింగ్,నందు యాదవ్, మురళి,బాబాన్ సింగ్, రాఘువేంద్ర, నవీన్, పవన్, ఎస్. పి రాజ్, వెంకటేష్, కుమార్, సతీష్ మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైల్వే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



● పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి అర్బన్ కాలనీ రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు గత సుదీర్ఘకాలంగా ఉన్న రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైల్వే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు.. అండర్ పాస్ వద్ద రాత్రి వేళలో ఇబ్బందులు లేకుండా ఉండడానికి లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు అండర్ పాస్ పూర్తి చేయడం ద్వారా కాలనీవాసులకు అత్యవసర సమయంలో అంబులెన్స్ లు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని అన్నారు...త్వరలో పూర్థి స్థాయిలో పనులు పూర్థి చేసి ప్రారంబిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర వెంకట్ పోతం శెట్టి వెంకటేష్, దేవరకొండ నరసింహ చారి నాగరాజు, అనిల్ కుమార్ సాయి , అభేద అలీ ,గుర్రాల శ్రీను,యాదగిరి ఎడమ పవన్,తదితరులు పాల్గొన్నారు.

# భోదన అభ్యసన పద్ధతుల్ని తరగతిగదిలో అమలు పరచాలి

● మండల విద్యాదికారి నర్సింగ్ రావు

**జనసముద్రం ప్రతినిధి పెద్దెముల్ (మే25)**

పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలూర ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా జరిగిన ఎఫ్ఎల్ఎన్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం శనివారం నాడు ముగిసింది.ఈ కార్యక్రమములో మండల విద్యాదికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న బోధన అభ్యాస పద్ధతుల్ని ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల స్థాయిని పెంచడానికి కృషి చేయాలన్నారు.పాఠశాలల్లోని గ్రంథాలయంలో పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి వారిలో పఠనశక్తిని పెంపొందించాలన్నారు.బాల్య



దశ నుండే విద్యార్తుల్లో దేశభక్తి,క్రమశిక్షణను మంచి అలవాట్లను కలుగజేసే కార్యక్రమలను రూపొందించి చదువుల పట్ల పాఠశాల పట్ల వారికీ ఆసక్తిని జీవితంలో ఉన్నత దశకు చేరేందుకు ఉపాధ్యాయులందరూ ప్రయత్నించాలన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ముగింపు కార్యక్రమములో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమన్ని విజయవంతంగా నిర్వహించిన మండల రిసోర్స్ పర్సన్లు బందెప్ప,నర్సిరెడ్డి, విజయ, నర్సిములు, శోభన్‌బాబు, నర్సిములు, రహమత్,రమేష్, రాఘవేందర్ లను మండల విద్యాదికారి మరియు శిక్షణ కేంద్రం ఇంచార్జి ద్యావరి నరేందర్ రెడ్డి సమక్షంలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కేంద్రం తారపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మండల విద్యా వానరుల కేంద్రం సిబ్బంది, మండల రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# అతివేగంగా ప్రయాణిస్తున్న వారికి స్పీడ్ బ్రేకర్లతో బ్రేకులు వేద్దాం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 25**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రదానరహదరిలో తులసివనం వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఇక్కడ స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుచేయాలన్న విషయాన్ని తులసివనం అపార్ట్మెంట్ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెల్లి, సంబంధిత జి.ఎచ్.ఎం.సి అధికారులతో చర్చించి స్పీడ్ బ్రేకర్ నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఉషముళ్ళపూడి ప్రధానరహదరిలో తులసివనం వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఇక్కడ వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను అరికట్టే విధంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్తున్నామని తెలియచేసారు. కార్యక్రమంలో ఎం.ఆర్.కె రెడ్డి, శ్రావణ్ కుమార్, నాగ కృష్ణ, హరి కిషోర్, తులసివనం అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణంలో పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి నారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులుగా ఎన్ ఎస్ యు ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్రస్థాయి జనరల్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర రథసారథి పీసీసీ అధ్యక్షులు గా శాసనసభ మండలి సభ్యులుగాబడుగు బలహీన నాయకుడు అంచలంచలుగా ఎదగాలని మరిన్ని ఉన్నత పదవులు రావాలని. . ... ... శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తో ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు ఆదరించాలని కోరుకుంటున్నాం జై కాంగ్రెస్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో



నిర్వహించినాము పిసిసి జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినారు కింది స్థాయి నుంచి ఎన్ ఎస్ యు ఐ స్టేట్ అధ్యక్షుడిగా ఆలిండియా జనరల్ సెక్రెటరీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినారు ఎమ్మెల్సీగా మరియు పార్టీ బలోపేతం కొరకు కష్టపడుతూ రోజుల్లో స్థానిక సంస్థల్లో సత్తా చార్ట్ ఎందుకు కార్యకర్తల సందర్భంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీ రైతులకు రుణమాఫీ హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు ఇంద్రమ్మ ఇల్లు 5 లక్షల లోను రాజీవ్ యువ వికాస్ లోన్లు పెంచడం సంవత్సరం నర వరకు దాదాపు 60 వేల ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వం బట్టి గారి నాయకత్వం కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కొరకు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేచిస్తే భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ రాష్ట్ర సేవ దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి టౌన్ అధ్యక్షులు సేవాదళ్ డా కూర్ ప్రకాష్ రవీందర్ పడిగెల ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ ప్రవీణ్ కొండల్ఎండి లైక్ అహ్మద్ పెంట ప్రవీణ్ సల్లవుద్దిన్ ఎండి అలీ శివ మండల అధ్యక్షులు నాలం కృష్ణ బాంబే శీను తాడూరి నరసింహ రఘుబాబు బెండ లాల్ రాజ్ సాలూరు ఉపేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు నివారించాలి

● జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.24**

మహబూబాబాద్, జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి. సి. పి.ఎన్.డి.టి ఆక్ట్ ల పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై



చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారి పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

● జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.24)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



గ్రామ పరిపాలన అధికారి పరీక్షకు పగడ్బందీగా ఏర్పాటు చేశామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం రోజున భువనగిరిలో ఒక ప్రకటనలో తెలిపారు.భువనగిరి పట్టణ శివారులోని వెన్నెల కళాశాల పరీక్ష కేంద్రంలో ఆదివారం ఉ.10:30 నుంచి మ.1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్ష కోసం 151 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు.అరగంట ముందే పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కీ"శే"గుండా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం 300 మందికి జరిగిన అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

- ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో







**జనసముద్రంన్యూస్, మే 24, కారంపూడి**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాల పంపిణీ జరుగుతుంది. ఈ శనివారం అన్నప్రసాద భోజనాలకి సహకరించినవారు పేటసన్నెగండ్ల వాస్తవ్యులు కీర్తిశేషులు గుండా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం గుండా తులసమ్మ కుమారులు గుండా నరసింహారావు ధర్మపత్ని పద్మావతి, గుండా వెంకటేశ్వర్లు ధర్మపత్ని పార్వతి, మనవళ్లు, మనవరాలు రమ్య ,మణికుమార్, సాయికుమార్ రాజేశ్వరి మరియు కుటుంబ సభ్యులు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, చింతల శారద, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, యక్కల రమాదేవి, సూరే ధనలక్ష్మి, తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు మాచర్లలో ఉచిత కంటి వైద్య శిబిరం

- కృష్ణవేణి మరియు ఎస్.వి.ఆర్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో మెగా క్యాంప్ నిర్వహణ: ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య
- శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్ అండ్ పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం









**జనసముద్రంన్యూస్, మే 24, మాచర్ల**
మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, ఎం.జీ.ఎం కాంప్లెక్స్ లోని కృష్ణవేణి కళాశాల, మరియు ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో మే 25 వ తేదీ, అనగా ఈ (ఆదివారం) రోజు ఉచిత కంటి వైద్య శిబిరం, మరియు ఇతర నరాల సమస్యలకు వైద్యులు, ఉదయం 10 గంటల నుండి, సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య మాట్లాడుతూ... కృష్ణవేణి అండ్ ఎస్.వి.ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్, అండ్ పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో, ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో కంటి మచ్చల క్షీణత, ఆప్టిక్ న్యూరోపతి, కంటి నీటి కాసులు, దూరదృష్టి లోపం, సమీప దృష్టిలోపం, నిరంతర పొడి కన్నులు, కండ్ల కలకలుతో పాటు, కీళ్లవాతం, కీళ్లు క్షీణించడం, వెన్నెముక సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు, వెన్ను నరాల నొప్పి, ఉబ్బిన నరాలు మరియు, ఇతర సమస్యలను వైద్యులు, డాక్టర్ కృష్ణ దాస్ ఆధ్వర్యంలో పరీక్షించనున్నట్లు వారు పేర్కొన్నారు. మరిన్ని ఇతర వివరాలకు బ్రాంచ్ ఇంచార్జ్ పవన్ కుమార్, 7034 020977 , 7034020877. నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలు, మరియు దీర్ఘకాలిక రుగ్మతలకు చక్కని పరిష్కారం తీసుకోగలరని క్యాంపు నిర్వాహకులు వెంకట్రామయ్య తెలియజేశారు.

# శ్రీ ఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన రామ శ్రీనివాస్



**సుండుపల్లి జనసముద్రం న్యూస్ మే 24**
అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి,వీరబల్లి మండలాల మధ్యన అలానే సానిపాయి మరియు చిన్నగొల్లపల్లి గ్రామపంచాయతీల సరిహద్దుల్లో రాయచోటి,రాజంపేట,టి. సుండుపల్లి మధ్య వెళ్ళే సర్కిల్ నందు రోడ్డుపై మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ ఆంజనేయస్వామి గుడిలో రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ స్వామి వారి ఆశీస్సులు భక్తాదులతో పాటుగా ప్రతిఒక్కరికి అందాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా "సర్పంచ్ రామ జయచంద్ర' ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ నిర్వహణలో భక్తాదులకు బోజనాలను వడ్డించారు.అదేవిధంగా శివకుమార్ రమేష్ నాగేష్ తదితర యూత్ తరపున లస్సీ మరియు మజ్జిగ ప్యాకెట్లు స్వామి వారి భక్తులకు, ప్రజలకు పంపిణీ చేశారు.అలానే స్వామి వారి తిరుణాల పురస్కరించుకుని రాత్రికి విద్యుత్ దీపాలంకరణలతో చాందని బండ్లు చెక్కభజనలు కోలాటాలు డిజెలు డప్పులు వాయిద్యాలు బాణసంచాలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా తిరుణాల మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు స్థానికులు గ్రామస్థులు గ్రామపెద్దలు ప్రజాప్రతినిధులు జనసైనికులు కూటమి శ్రేణులు రాజకీయ నాయకులు పలువురు ప్రముఖులు చుట్టుపక్కల గ్రామాల వారు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేశారు.

# మహానాడుకు వచ్చే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప, జనసముద్రం న్యూస్ మే 24:**
ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహించే మహానాడు సందర్భంగా ప్రజలకు ప్రయాణ సమస్యలు తలెత్తకుండా అవసరం మేరకు బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. తో కలిసి మహానాడు సందర్భంగా ప్రజలకు రవాణా సౌకర్యంపై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కడపలో నిర్వహించే మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యల హాజరు కావడం జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం అవసరం మేరకు బస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మొట్టమొదటిసారిగా కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

# గువ్వలచెరువు ఘాట్ లో ఘోర రోడ్డు ప్రమాదం

- కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి
- రిమ్స్ లోని మార్చురీ గదిలో డెడ్ బాడీలను పరిశీలించిన మంత్రి
- రోడ్డు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి





**రామాపురం జనసముద్రం న్యూస్ , మే 24:**
కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలం, గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో లారీ, కారు ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందడం జరిగింది.మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీలను కడప రిమ్స్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం కడప రిమ్స్ కు వెళ్లి మార్చురీ గదిలోని మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో ఒకేసారి నలుగురు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ఎటువంటి అవసరమున్నా తమను సంప్రదించాలని మంత్రివర్యులు వారికి తెలిపారు.

# మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మే 24, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పాత వడ్డెర పాలెం లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి %డ% గోదాదేవి వార్ల దేవస్థాన 4వ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనంద రెడ్డి తో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు మరియు ఆలయ కమిటీ వారు పాల్గొనడం జరిగిందని మాజీ టిఎన్ టియుసి ప్రెసిడెంట్ మంజుల అంజి తెలియజేశారు.

# అప్పుల బాధ తో రైతు ఆత్మహత్య



**జనసముద్రంన్యూస్, మే24, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం**
పశువేముల గ్రామపంచాయతీ బ్రహ్మానందం పురం తండా కీ చెందిన కారంట్లో బాబు నాయక్ అప్పుల బాధ తో శనివారం ఆత్మహత్య చేసుకున్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బాబు నాయక్ కి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నష్టాలు రావడంతో , పెట్టుబడి పెట్టిన ఆశించిన స్థాయిలో లాభాలు రాకపోవడంతో అప్పులు పాలయ్యాడు. గత్యంతరం లేక శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా జిఎస్ మూర్తి నియామకం పట్ల హర్షం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 24:**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భవం నుండి టిడిపిలోనే కొనసాగుతున్న కడపకు చెందిన ప్రముఖ న్యాయవాది జి ఎస్ మూర్తి కి తిరుమల తిరుపతి దేవస్థానముల స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల రాజంపేట నియోజవర్గ సీనియర్ నాయకుడిగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య తెలిపారు. రాజంపేట నియోజకవర్గం పరిధిలోని నందలూరు గ్రామానికి చెందిన జెఎస్ మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మొదటి నుంచి అందుబాటులో ఉంటూ తన సేవలను విశేషంగా అందించడం జరిగింది. పార్టీ పక్షాన న్యాయపరమైన సమస్యలు నాయకులకు వచ్చినప్పుడు అందరికి అందుబాటులో ఉంటూ జిల్లా కోర్టులోనే కాకుండా హైకోర్టు లలో సైతం తన సేవలను జిఎస్ మూర్తి అందించడం జరిగింది. మూర్తి గారు చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమించడం పట్ల రాజంపేట నియోజవర్గ పక్షాన, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ పక్షాన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# మహానాడు కార్యక్రమానికి టిడిపి కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలి

- కడపలో మొదటిసారిగా మహానాడు భారీ బహిరంగ సభ
- రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు
- ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి
- ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుంది
- రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా రాయచోటి అభివృద్ధి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**గాలివీడు, జనసముద్రం న్యూస్ మే 24:-** కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గాలివీడు మండలం, శ్రీనాథ్ కళ్యాణ మండపంలో మినీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 27, 28, 29 తేదీలలో కడప పట్టణం చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో అత్యంత ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది టీడీపీ కుటుంబ సభ్యులు మహానాడు కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరు మహానాడు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.రాయచోటి మీదుగా మహానాడు కార్యక్రమానికి వెళ్లే ప్రతి ఒక్కరికి రామాపురం సమీపంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతి అని పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకునికి మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎంతో వెనుకబడి ఉన్న రాయచోటి నియోజకవర్గం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత వాసులు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో బోరు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో రాయచోటి పట్టణానికి వెలుగల్లు నీరు తెప్పించి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండిపల్లి నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులు త్వరితగదన పూర్తి చేయించి ఈ ప్రాంతంలో సాగు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అవ్వ తాతలకు పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గ ప్రజలు రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోక ఈ ప్రాంతానికి చెందిన పేషెంట్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కేవలం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఆసుపత్రి బెడ్ల సంఖ్య పెంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో సిబ్బంది, వసతుల సమస్యలు పరిష్కరించి ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు ఆయనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండిపల్లి రాహుల్ రెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పనులు చేయకుండా 1.87 లక్షలు స్వాహా చేసిన కొండమాచపల్లి సర్పంచ్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 24:** కొండ మాచుపల్లి గ్రామపంచాయతీ నందు జంగిల్ క్లీనింగ్ సర్పంచ్ మేరువ శివ నారాయణ 2021 వ సంవత్సరం 190478 రూపాయలు 22 వ సంవత్సరం 86620 రూపాయలు మొత్తం కలిపి277098 పనులు చేయకుండా ఎం బుక్ చేసుకొని 187098నిధులు డ్రా చేసి కొండ మాచుపల్లి సర్పంచ్ మెరువ శివ నారాయణ స్వాహా చేశారని టిడిపి రాజంపేట పార్లమెంట్ పద్మశాలి సాధికార కన్వీనర్ ఆలూరి వెంకటసుబ్బయ్య ఆరోపించారు ఈ మేరకు దీనిపైన వల్లూరు మండలం అధికారి శ్రీధర్ ని విచారణకు నియమించి ఉన్నారు శనివారం కొండమాచుపల్లి గ్రామపంచాయతీలో విచారణ చేసి ఉన్నారు గ్రామమంతా చూసి ఉన్నారు వీధులు అన్ని సిమెంట్ రోడ్ల వేసి ఉన్నారు వీధుల్లో కంపచెట్లు విపరీతంగా ఉన్నాయని సర్పంచ్ జంగిల్ క్లీనింగ్ శుభ్రం చేసినానని 277098 రూపాయలు బిల్లు పెట్టుకున్నారు 15 ఫైనాన్స్లో ఒక బిల్లు 100478 రూపాయలు మరొక బిల్లు 86620 రూపాయలు డ్రా చేసుకొని ఉన్నారు పనులు చేయకుండా బిల్ చేసుకొని ఉన్నాడని టిడిపి రాజంపేట పార్లమెంట్ పద్మశాలి సాధికార కన్వీనర్ ఆలూరి వెంకటసుబ్బయ్య విచారణకు వచ్చిన అధికారిని 15 ఫైనాన్స్లో జంగిల్ క్లీనింగ్ 187098 రూపాయలు ఎలా డ్రా చేస్తారు నిలదీశారు మా గ్రామంలో గత 30 సంవత్సరాలు క్రిందట సిమెంట్ రోడ్లు వేసి ఉన్నారు మా గ్రామం వీధుల్లోకంప చెట్లు ఎక్కడున్నాయి అడిగే వారు లేరని సర్పంచ్ తన ఇష్టానుసారంగా పనులు చేయకుండా యంబుక్కులు చేసి ఉన్నారున్ని తెలిపి ఉన్నారు. విచారణ అధికారి గ్రామమంతా చూసి ఉన్నారు తప్పుడు ఏం బుక్ చేసుకొని తిన్న డబ్బులు అంతా రి కవర్ చేసి సర్పంచ్ పైన తప్పుడు బిల్లులు చేసిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని విచారణ అధికారికి స్టేట్మెంట్ ఇచ్చి ఉన్నారు విచారణ పాల్గొన్నకొండమాచపల్లి కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు

# ఘనంగా ఆంజనేయ స్వామి తిరుణాల



**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి మే 24,** మండలంలోని సానేపాయ మర్రిచెట్టు దగ్గర వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర ఆహ్వానం వరకు ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి. అమర్నాథ్ రెడ్డి, మండల ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి. ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం సర్పంచ్ రామ జయచంద్ర ఏర్పాటుచేసిన అన్నదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకట్ రాజు,లో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్,ఒదివీడు సర్పంచ్ శివరాం,అన్నమయ్య జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రానాయక్ అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి,వీరబల్లి మండల కార్యదర్శి బివి రమణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ సురేంద్ర బాబు,వీరబల్లి మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకటరాజు, వీరబల్లి మండల యూత్ ప్రెసిడెంట్ షాహీర్ బాష,స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ చక్రధర్ నాయుడు, చిలకపాటి రామకృష్ణరెడ్డి,హరినాథ్ రెడ్డి, భాస్కర్, సుబ్బరామ,షాహీర్, గౌస్ పీర్, రాచన్న, ఈశ్వరయ్య,రామ్మోహన్ రెడ్డి, యూత్ లీడర్ శివారెడ్డి, సోషల్ మీడియా సాయిరామ్,వెంకటేష్, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు తప్పక ప్రజలకు అందుబాటులో ఉండాలి





**రామాపురం జన సముద్రం న్యూస్ మే 24** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలో ఈరోజు జరిగినటువంటి డీలర్ల సమావేశంలో రామాపురం మండలం తాసిల్దార్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డిటి కృపావతి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ మరియు డీలర్లు పాల్గొన్నారుతాసిల్దారు మాట్లాడుతూ డీలర్లు ప్రజలతో మంచి ప్రవర్తనతో మె లా గా వలెనుప్రజలు డీలర్లు మంచి మర్యాదలతో నడుచుకోవలెను ప్రజలకు డీలర్లు 1. వ తేదీ 15.వా తేదీ వరకు. ఉదయం. 8. నుండి. 12. వరకు. సాయంత్రం. 4. నుండి. 8. వరకు డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని తెలియజేశారు డీడీలు లు సకాలంలో చెల్లించవలెనని ఆదేశించారు మరియు. వికలాంగులకు. మరియు. 65. సంవత్సరములు పైబడిన వారికి ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని సూచించారు .1. వా తేదీ నుండి రేషన్ షాపుల దగ్గర పండగ వాతావరణంలా ఉండాలని సూచించా రూ ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామాంజులు మరియు డిటి కృపావతి మేడం . మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ మరియు మండల డీలర్లు పాల్గొన్నారు

# కరోనా మార్గదర్శకాలు విడుదల చేసిన ఏపీ వైద్య ఆరోగ్యశాఖ



**జనసముద్రంన్యూస్, మే 24, విజయవాడ** కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అంటూ సూచించిన వైద్య ఆరోగ్యశాఖ ప్రార్థన సమావేశాలు సామాజిక సమావేశాలు పార్టీలు ఇతర కార్యక్రమాల వంటి వాయిదా వేసుకోవాలని కోరిన వైద్య ఆరోగ్య శాఖ రైల్వే స్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలి ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలి జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కావడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి ఆరోగ్యశాఖ అన్ని పరీక్ష సౌకర్యాలతో కూడిన 24 గంటలు పని చేసే ల్యాబ్ లలో మాస్క్ లు, పిపీఈ కిట్ త్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామం లో ఉంచుకోవాలని అధికారులకు వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది.

# శిరీష, విద్య అవసరాలకు 50, వేలు సొంత డబ్బు ఇచ్చిన మంత్రి



- గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రివర్యులు

**గాలివీడు, జనసముద్రం న్యూస్ మే 24:-** గాలివీడు మండలం, శ్రీనివాసపురం, నూలివీడు గ్రామానికి చెందిన రవికుమార్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గతంలో శిరీష విద్య అవసరాలకు ఆర్థిక సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రివర్యులు శిరీష, విద్య అవసరాలకు సంబంధించి తమ సొంత నిధులు 50 వేలు క్యాష్ ఇవ్వడం జరిగింది.దీంతో రవికుమార్ కుటుంబ సభ్యులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు



- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ మే 24:-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తాసిల్దారు నిర్వాకానికి ఒక టిడిపి కార్యకర్త నిండు ప్రాణం బలి

## తాసిల్దార్ ను నానా తిప్పలు పడిన పోలీస్ అధికారులు

**రామాపురం జనసముద్రం న్యూస్ మే 24**

తాసిల్దార్ నిర్వాకానికి అవమానం భరించలేక టిడిపి కార్యకర్త ఆత్మ హత్య చేసుకుని మరణించాడు ఈ ఘటన అన్నమయ్య జిల్లాలో శుక్రవారం జరిగింది. రామాపురం మండలం కుమ్మరపల్లి పంచాయతీ సురకవాళ్ళపల్లి లో నందలూరు బసిరెడ్డికి 10 సెంట్లు జాగా కలదు ఆ జాగాలో దేరంగుల వెంకటరమణ అనే వ్యక్తి వికలాంగుడు నని నీ జాగాలో స్థలం ఇస్తే చిల్లర కొట్టు బొంకు పెట్టుకుని జీవనోపాధి చేసుకుంటానని ప్రాధేయ పడగా అందుకు నందలూరి బసి రెడ్డి మేము ఎప్పుడు చెబితే అప్పుడు ఖాళీ చేయాలని షరతులతో కొంత జాగా ఇచ్చాడు. కానీ కొంతకాలానికి నందలూరు బసిరెడ్డి కుటుంబీకులకు దేరంగుల వెంకటరమణ కుటుంబీకులకు రాజకీయ విభేదాలు తలత్తడంతో అదే కాక నందలూరి బసిరెడ్డి జాగాలో బోరు వేయిగా నీళ్లు పుష్కలంగా పడ్డాయి. దాంతో బసిరెడ్డి కుటుంబీకులు అక్కడ గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ వేయాలని నిర్ణయించుకుని దేరంగుల వెంకటరమణ ను చిల్లర కొట్టు బంకు ను కాళీ చేయమని బసిరెడ్డి కుటుంబీకులు చెప్పారు. కానీ ఆ గ్రామం మొత్తం కుంటపోరం పోగు ప్రభుత్వ స్థలం



అనితేలడంతో అదే అదునుగా దేరంగుల వెంకటరమణ కుమారుడు రెడ్డయ్య రామాపురం తాసిల్దార్ రామాంజనేయులు రాయచోటిలో పనిచేసేటప్పుడు ఇద్దరికీ సన్నిహిత సంబంధం ఉండడంతో దేరంగుల వెంకటరమణ చిల్లర కొట్టు బంకు ఖాళీ చేయనీయకుండా పలుమార్లు తాసిల్దార్ కు గ్రామస్తులంతా కలిసి ఫిర్యాదు చేసిన తహసిల్దార్ పట్టించుకోకుండా ఫిర్యాదుదారులకు ఎటువంటి ఎండార్స్మెంట్ ఇవ్వకుండా తాసిల్దార్ దేరంగుల వెంకటరమణకు సహకరించడంతో తనకు న్యాయం జరగలేదని అవమానముతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి బసిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. తాసిల్దార్ దేరంగుల వెంకటరమణ రెడ్డయ్యలు తన తండ్రి మృతి కి కారుకులని రామాపురం పోలీస్ స్టేషన్లో బసిరెడ్డి కుమారులు ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయకుండా బసిరెడ్డి తన భార్య లు వాదలాడుకుని ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వ అధికారుల పైన కేసు పెడతారా మీరు కేసు పెడితే కలెక్టర్ ఊరికనే ఉంటాడా మీ అంత చూస్తాడు అని ఫిర్యాదు దారులునే భయపెట్టిచ్చి వాళ్లు రాసుకున్న ఫిర్యాదు పేపర్ చించి వేసి మరొక ఫిర్యాదు పేపర్లో తాసిల్దార్ పేరు లేకుండా కేవలం దేరంగుల వెంకటరమణ రెడ్డయ్యల పేర్లను మాత్రం కేసులో ఇరికించి చేతులు దులుపుకున్నారు. ఈ తతంగం చూస్తుంటే వాస్తవంగా నందలూరు బసిరెడ్డి కుటుంబీకులు ఎప్పుడునుండేటిడిపి వారు దేరంగుల వెంకటరమణ కుటుంబీకులు వైసిపి వారు కానీ ఇక్కడ దేరంగుల వెంకటరమణకు అధికార పార్టీకి చెందిన కళాశాల అధినేత అండదండలు ఉండడంతో అధికారం ఉండి కూడా మాకు న్యాయం జరగలేదని టిడిపి నాయకులునందలూరు బసిరెడ్డి అవమానంతో ఆత్మహత్య చేసుకున్నాడు.

# హలో బీ.సీ. చలో ప్రొద్దుటూరు 26 న జరిగే సింహ గర్జనకు తరలి రండి

## వై నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డీసీ ఎంఎస్ చైర్మన్

**జనసముద్రం న్యూస్ మే 24 ( డోన్ )**

కర్నూల్ వై.ఎన్.ఆర్ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కల మెట్ట శ్రీనివాసులు రాష్ట్ర బీసీ కార్యదర్శి మద్దిలేటి గొర్రెల సంగం అధ్యక్షులు కే.ఏ.శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ**

26 /5/2025 తేదీన బీసీల సమస్యల పై జరుగు సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరు కావడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే బీసీల సమస్యల పై ప్రతి ఒక్కరూ చర్చించాలని తెలియజేశారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ బీసీల



కులగనన చేపట్టబోతున్నందుకు, బీసీల కొరకు 47 కోట్ల బడ్జెట్ కేటాయించినందుకు గాను, 24 శాతం నుండి 34% వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించినందుకు, ప్రతి జిల్లాలో బీసీ భవనాల నిర్మాణాన్ని చేపట్టినందుకు, బీసీలకు 50% శాతం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బీసీల యొక్క చిరకాల డిమాండ్స్

చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి,బీసీలకు అన్ని రంగాలలో సమచేసే స్థానం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, ప్రకారం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలి . మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ క్వాటా ఇవ్వాలి. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. పై సమస్యల పై చర్చించి పోరాడేందుకు బీసీ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలియజేశారు.

# మహానాడుకు వెళ్లే టీడిపి నాయకులు, కార్యకర్తలకు గువ్వల చెరువులో భోజనవసతి ఏర్పాట్లు

- **లక్షమంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు**
- **ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలి**
- **రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రామాపురం, జనసముద్రం న్యూస్ మే 24:**

ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు సందర్భంగా రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం గువ్వలచెరువు ప్రాంతంలో భోజన వసతులకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గారు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....





కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు, తదితర నియోజకవర్గాల నుంచి లక్ష మంది పైచిలుకు టిడిపి కుటుంబ సభ్యులు మహానాడుకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు.

వీరందరికీ భోజన వసతులు పక్కాగా పకడ్బందీగా ఉండాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. వాహన పార్కింగ్ కు సంబంధించి ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. మొదటిసారిగా కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.

# టీ . డి.పి,సీనియర్ నాయకులు వివాహ వార్షికోత్సవం

- **ఆనుమలగుండం చంద్రమోహన్, సుగుణమ్మ దంపతులు**
- **సందర్భంగా భారీ అన్నదానం భారీ కేక్ కటింగ్**

**మంగంపేట జన సముద్రం,న్యూస్,మే 24**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం ప్రపంచ ప్రసిద్ధి చెందిన ముగ్గురాయి గనులు ఉన్న గ్రామం మంగంపేట గ్రామం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పట్టణం నివాసులు ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త అనుమలగుండం. చంద్రమోహన్, సుగుణమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఓబులవారిపల్లె మండలం మంగంపేట తెలుగుదేశం పార్టీ ప్రముఖ సీనియర్ నాయకులు అనుమల గుండం చంద్రమోహన్, సుగుణమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి చిన్నారులుబాలికలు బాలురు మరియు ఎంతోమంది ఓయో వృద్ధులు దివ్యాంగులు పాధచారులు వివాహ



వార్షికోత్సవ కేక్ ఆరగించారు, అందరూ ఆకలి తీర్చుకొనుటకు అన్నదానం మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభించారు రాత్రి 7:00 వరకు కొనసాగింది అంతకుముందు ఉదయం11:00 గంటలకు భారీ కేక్ కటింగ్ ముఖ్య అతిథులు హిందూ ధర్మ ప్రచారకులు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం గౌరవాధ్యక్షులు ఆంజనేయ స్వామి భక్తుల గురువు సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ. రాజగోపాల్ రెడ్డి రాజకీయ పార్టీలకతీతంగా ముఖ్య అతిథులుగా ఆశ్రమం సందర్శించి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రమోహన్ సుగుణమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం కేక్ కట్ చేశారు మొదటగా చిన్నారులకు నాగ.రాజ గోపాల్ రెడ్డి వారి స్వహస్తాలతో తినిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వృద్ధ మహిళలకు వృద్ధ పురుషులకు కేక్ తినిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు వారి చేతుల మీదుగా అందరికీ భోజనాలను వడ్డించి సేవ చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సేవా భావంతో తెలిపారు ఓయో వృద్ధులు వృద్ధ మహిళలు వృద్ధపురుషులు దివ్యాంగులు దివ్యాంగ మహిళలు దివ్యాంగ పురుషులు బాలురు మరియు బాలికలు మరియు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు మరియు పాదచారులుమరిఎంతోమంది ఆకలి తీర్చుకున్నారు. ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అనుముల గుండం చంద్రమోహన్ సుగుణమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ముక్కోటి దేవతల ద్వారా చంద్రమోహన్ సుగుణమ్మ దంపతులకు ప్రత్యేకంగా ఆశీర్వాదాలు తెలిపారు.

ఇలాగే ఎవరైనా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

9703105755,8501005384,9030068619 ,9440883354.

# మల్లూరు గ్రామంలో మహాభారతంకి రాహుల్ రెడ్డి విరాళం

## మహాభారతం నిర్వహణకు ?11,000/- విరాళం

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ మే 24**

అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలంలోని మల్లూరు గ్రామంలో కొత్తపల్లె మల్లూరమ్మ గుడి వద్ద జరుగుతున్న మహాభారతం కార్యక్రమానికి రాహుల్ రెడ్డి గారు రూ.11,000 (పదకొండు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో భాగంగా రాహుల్ రెడ్డిఅందించిన ఈ ఆర్థిక సహాయానికి గ్రామస్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

మల్లూరమ్మ ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని



రాహుల్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.రాహుల్ రెడ్డికి గ్రామస్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఇద్దరు తెలుగుదేశం నేతల దారుణ హత్య





**జనసముద్రంన్యూస్, మే 24, వెల్దుర్తి మండలం**

ఇద్దరు తెలుగుదేశం నాయకులను ప్రత్యర్థులు నరికి చంపిన ఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు, బోదిలవీడు గ్రామాల మధ్య లో శనివారం జరిగింది. గుండ్లపాడు కు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు లను ప్రత్యర్థులు కారుతో గుద్ధి కొడవళ్ళు, గొడ్డల్లతో నరికి చంపారు. దీంతో గుండ్లపాడు గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో గ్రామానికి భారీగా పోలీస్ బలగాలు చేరుకున్నాయి.

# బెల్ట్ షాపుపై దాడి..

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. మే 24.**

పామర్రు మండలం లోని జమ్మిగొల్లెపల్లి గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న చెదుర్తిపాటి సురేష్ అదుపులో తీసుకుని అతని వద్ద 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్స్ఛేంజ్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ తెలియజేశారు.



# యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి

## ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో యోగా శిక్షణ





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 24**

లక్కిరెడ్డిపల్లి మండలం పరిధిలో ని లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు నందు శనివారం ఉదయం 9 గంటలకు యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరిగాయి

సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మే 24 శనివారం నుండి జూన్ 21 శిక్షణా తరగతులు ఉంటాయని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఏఎన్ఎంలు ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ప్రతిరోజు పాల్గొనాలని తెలియజేశారు ఇలా ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయడం వలన శారీరకంగా దృఢంగా ఉండవచ్చని మానసికంగా ఉల్లాసంగా ఉండొచ్చు అని వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఆమె తెలియజేశారు మీరే కాకుండా మీ ఇంటి వద్ద కూడా ప్రతిరోజు యోగా కార్యక్రమాన్ని మీ పిల్లలతో కలిసి చేయాలని తెలియజేశారు ఇలా మీరు ఇంటి వద్ద చేయడం వలన మీ పిల్లల స్నేహితులు చుట్టుపక్కల పిల్లల అందరికీ కూడా నేర్పించడం చాలా మంచిది అని అన్నారు

ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్స్ దాద్ బి, తులసమ్మ, అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ లకు ప్రజా సమస్యల పరిష్కారిగా వేదికను ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 24.**



పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 32 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చోరవ తీసుకోని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సిపిఐ రొంపిచర్ల మండల మహాసభను జయప్రదం చేయండి : సీపిఐ

**జనసముద్రంన్యూస్, మే 24,**
**నర్సరావుపేట, పల్నాడు జిల్లా:**

రొంపిచర్ల కేరళ మోడల్ స్కూల్లో జరిగే సీపిఐ పార్టీ మహాసభను జయప్రదం చేయాలని సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ రొంపిచర్లలో జరిగే సిపిఐ మండల మహాసభలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్ , సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు , షేక్ హుస్సేన్ పాల్గొంటారని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ మండల నూతన కమిటీ ఏర్పాటు, భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పిడెం



హుస్సేన్, ముప్పూరి మధుసూదనరావు, జమ్ములమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ జన్మదిన వేడుకలు







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
భువనగిరి పట్టణం లో ని స్థానిక లైబ్రరీలో రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ మరియు పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మానవీయ విలువలకు సాక్ష్యం విద్యార్థుల పాలిట కల్పవృక్షంలి.. తనను తాను చెక్కుకుంటూ నిటారుగా నిలిచిన పర్వతం. ఆయన ఒక ఆపన్న హస్తం. స్నేహితులే తనకు సమస్తం కులమతాలకు అతీతమైన మనస్తత్వం. విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణుడు, అభ్యుదయ వాది, టీపీసీసీ అధికార ప్రతినిధి,
ఒక మంచి భావసారూప్యత గల నాయకుడు, మృదు స్వభావి, స్నేహశీలి, అట్టడుగు వర్గాల ఆత్మబంధువు. గౌరవనీయులు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ సార్ గారికి, జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమం లో పొత్నాక్ ప్రమోద్ కుమార్. చిక్కుల వెంకటేష్. పడిగేలా ప్రదీప్. నాగరాజు. యాదగిరి. అభిద్ అలీ. ఎడ్ల శ్రీనివాస్. అమనాథ్. ఇజాజ్. తదితరులు పాల్గున్నారు.ం

## శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవస్థానం భూమి కౌలు వేలం: ఈవో సుధాకర్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**రిపోర్టర్ మే 24 //కేశపట్నం**
దశావతారాలలో ఒక అవతారమైన శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవస్థానంకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకుఇచ్చేవిధంగాసాగుకౌలువేలంనిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీ సుధాకర్ తెలిపారు.
ఈ నెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గుట్టపై ఉన్న దేవస్థానం ఆవరణలోని కార్యాలయంలో ఈ వేలం జరుగనుంది.

**వేలంకు సంబంధించిన వివరాలు:**
భూమి స్థలం: కొత్తగట్టు శివారు, సర్వే నంబరు 407
వ్యవసాయ భూమి పరిమాణం: 38 గుంటలు
కౌలు తరహా: కౌలు సాగు



వేలం 29వ తేదీ, ఉదయం 11 గంటలకు
స్థలం: దేవస్థానం కార్యాలయం, కొత్తగట్టు
వేలం పాల్గొనదలచిన రైతులకు సూచనలు:
ధారావహంగా ?10,000/- చెల్లించి ఆసక్తిగల రైతులు వేలంపాటలో పాల్గొనవచ్చు.
ఇది దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు నిర్వహించబడుతోంది.

## దళిత బంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలి: దళిత బంధు సాధన సమితి



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**రిపోర్టర్ మే 24// హుజూరాబాద్**
దళితబంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి, నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా దళితబంధు సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ.. దళితబందు రెండవ విడత నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంజూరు ప్రక్రియలో మొదటి ప్రాధాన్యతగా రూ. 5లక్షలు పెండింగ్లో ఉన్నవాళ్లకు పథకం అమలు చేయాలని అన్నారు.
వెయ్యి రూపాయల నుండి లక్ష వరకు పెండింగ్లో ఉన్న వాళ్లకు మొదటగా మంజూరు చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. మొదటి విడతగా వాహనాలు తీసుకున్న వారికి, మిగిలిన డబ్బులలో ఒక్క రూపాయి మంజూరు చేసినా సహించేది లేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపు పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయాలని అన్నారు. మే 30లో గ్రౌండింగ్ మొదలుపెట్టకపోతే 5 వేల మందితో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, జిల్లా మంత్రి ఇంటి ముట్టడికి సైతం వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు శనిగరపు రవీందర్, పాత రాజేష్, వంశీ, సౌజన్య, కోమల, సమ్మక్క, సరిత, భాగ్య, తదితరులు పాల్గొన్నారు

## జనగాంలో ఘనంగా బీరప్ప జాతర

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దెముల్ (మే24)**
పెద్దేముల్ మండల కేంద్రంలోని జనగాం గ్రామంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి జాతర ఉత్సవాలు శనివారం నాడు ఘనంగా జరిగాయి.డోలు వాయిధ్యాలు,డప్పు దరువులు,పోతు రాజుల విన్యాసాల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి.మహిళలు అమ్మవారికి బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు.
గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని వేడుకున్నారు.
అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు.
ఈకార్యక్రమంలోగ్రామపెద్దలు,గ్రామస్తులుఅధికసంఖ్య లో పాల్గొన్నారు.

## తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి ఎమ్మెల్యేకు కుంభం ఆహ్వానించిన నాయకులు.



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావజాలాన్ని ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించి లేడి గద్దర్ గా మరియు తెలంగాణ గాన కోకిలగా మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన బెల్లి లలితక్క 26 వ వర్ధంతి సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బెల్లి లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్, ఎల్లంల జంగయ్య యాదవ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్ గుర్రాల శ్రీను, మేకల బాలు, శివుడు, శ్రీరామ్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ నేర సమీక్షా సమావేశం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 24.**
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.
శాంతిభద్రతల పరిరక్షణ, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన, మరియు నేర నియంత్రణను ప్రథమ కర్తవ్యంగా పోలీసు సిబ్బంది నిర్వహించాలని ఆయన ఆదేశించారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని, పోలీస్ స్టేషన్లో బాధితులతో మర్యాదపూర్వకంగా, సున్నితమైన భాషలో మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని న్యాయం జరిగేలా నమ్మకం కల్పించాలని సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, వీటి విచారణలో మహిళా పోలీసు సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.
"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలో పరిష్కరించి, డాక్యుమెంట్లను పోర్టల్లో అప్లోడ్ చేయాలని, పోక్సో కేసులు, మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన సదస్సులు, వేగ నియంత్రణ సైన్ బోర్డులు,స్టాప్‌బోర్డులుఏర్పాటుచేయాలనిఆదేశించారు .బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై రోజువారీ దాడులు నిర్వహించి, నేరాలను అరికట్టాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, గంజాయి అక్రమ రవాణా, నాటుసారా తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరించారు. 112ఎమర్జెన్సీకాల్స్‌కుఅధికప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఈనెలలోనరసరావుపేట, ముప్పాళ్ళ, చిలకలూరిపేట, ఈపూరు పోలీస్ స్టేషన్లలోని 5 కేసులలో
నిందితులకు జీవిత ఖైదు, మరణ శిక్ష విధించడంలో కృషి చేసిన అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ సన్మానించి, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.
సమావేశంలో అదనపుఎస్పీ జె.వి.సంతోష్, డిఎస్పీలు కే.నాగేశ్వరరావు, ఎం.హనుమంతరావు, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి








**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణంలో పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి నారు మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులుగా ఎన్ ఎస్ యు ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్రస్థాయి జనరల్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర రథసారథి పీసీసీ అధ్యక్షులు గా శాసనసభ మండలి సభ్యులుగాబడుగు బలహీన నాయకుడు అంచలంచలుగా ఎదగాలని మరిన్ని ఉన్నత పదవులు రావాలని. శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తో ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు ఆదరించాలని కోరుకుంటున్నాం జై కాంగ్రెస్కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించినాము పిసిసి జనరల్ సెక్రెటరీ p. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ
మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినారు కింది స్థాయి నుంచి ఎన్ ఎస్ యు ఐ స్టేట్ అధ్యక్షుడిగా ఆలిండియా జనరల్ సెక్రెటరీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినారు ఎమ్మెల్సీగా మరియు పార్టీ బలోపేతం కొరకు కష్టపడుతూ రోజుల్లో స్థానిక సంస్థల్లో సత్తా చార్ట్ ఎందుకు కార్యకర్తల సందర్భంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీ రైతులకు రుణమాఫీ హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు ఇంద్రమ్మ ఇల్లు 5 లక్షల లోను రాజీవ్ యువ వికాస్ లోన్లు పెంచడం సంవత్సరం నర వరకు దాదాపు 60 వేల ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, నాయకత్వం బట్టి నాయకత్వం కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కొరకు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేచిస్తే భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ రాష్ట్ర సేవ దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి టౌన్ అధ్యక్షులు సేవాదళ్ డా కూర్ ప్రకాష్ రవీందర్ పడిగెల ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ ప్రవీణ్ కొండల్ఎండి లైక్ అహ్మద్ పెంట ప్రవీణ్ సల్లవుద్దిన్ ఎండి అలీ శివ మండల అధ్యక్షులు నాలం కృష్ణ బాంబే శీను తాడూరి నరసింహ రఘుబాబు బెండ లాల్ రాజ్ సాలూరు ఉపేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ౦౦౦౦జా

**జనసముద్రం న్యూస్ మే 24 ఎల్కతుర్తి మండలం**
ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ హనుమకొండ జిల్లా హనుమకొండ దుర్గాదేవి కాలనీలో శ్రీలత వారి ఇంటి వద్ద శ్రీకృష్ణ పూజ మరియు సత్సంగం కార్యక్రమం లొ పాల్గొని ప్రతి ఇందువు ఇంట్లో భగవత్గీత గ్రంథం ఉండాలని చదివ్వి నం తెలుసుకొని ఆచరించాలని తెలియచేశారు అలాగే త్రైత సిద్ధాంత భగవద్గీత లో ఉన్నటువంటి పురుషోత్తమ ప్రాప్తియోగము 16, 17 శ్లోకాల లో ఉన్నటువంటి క్షర అక్షర పురుషోత్తమ ముగ్గురు పురుషులకు సంబంధించినటువంటి దైవ జ్ఞానాన్ని వివరించుకొని క్షరడు గా ఉన్న జీవుడు అక్షరని తో అనగా ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని ఆత్మలో కలిసి పురుషోత్తముణిగా ఉన్నటువంటి పరమాత్మలో



కలవడమే ఐక్యమవడమే మోక్షమని జీవుని ప్రధాన లక్ష్యం మోక్షం చెందడమే అని దైవ జ్ఞానాన్ని వివరించుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి మండల శాఖ అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు,



శ్రీలత, రాణి, తనుష, దివిజ, క్షేత్రజ్ఞ,దీకొండ స్రవంతి రాకేష్, మోక్షజ్ఞ, రీశాంత్, శివ నారాయణ సింగ్, రేవతి, వెంకట్, కల్పన, భవిజ్ఞ, అనిత, యాదగిరి, లక్ష్మి, గౌరీశ్వరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో ని పురాతన లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మొన్న సందర్శించారు.
అనంతరంఆయనఆలయశంకుస్థాపన కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.ఇటీవల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ పునరుద్ధరణ పనుల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేయించారు.
శంకుస్థాపన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం,పార్కింగ్,చేసే స్థలం ను పరిశీలించారు...
అతి కొద్ది రోజుల లోనే ఆలయ పనులకు శంకుస్థాపన జరుగుతుందని వారు తెలిపారు..
ఈకార్యక్రమంలోఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,బుల్లేట్ బాబు,బి బ్లాక్ అధ్యక్షులు కందిమళ్ళ వీరబాబు, పసుపులేటి దేవేందర్, ఐయినాల నరసింహారావు,జెర్రిపోతుల అంజనీ, బచ్చలికూరినాగరాజు,అజ్గర్,యల్లయ్య,ఉసికల రమేష్,చెరుకుపల్లిరాంబాబు,వినోద్,మల్లిఖార్జునరావు, పురుషోత్తం,తదితరులుపాల్గొన్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్

## పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24X7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత




ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలనుక్షుణ్ణంగాపరిశీలించాలనిఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు.
ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.బక్రీద్ పర్వదినాన్నిపురస్కారించుకొనిఎలాంటిఅవాంఛనీయ సంఘటనలకుఆస్కారంలేకుండా,మతసామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఏజెన్సీలో ఆదివాసీలకు ప్రత్యేక చట్టం చేయాలి : జిమ్మా వెంకటేశ్వర్లు

**జనసముద్రం న్యూస్,పినపాక,మే 24.**

ఏజెన్సీలో ప్రత్యేక చట్టం చేసి ఆదివాసీలకు 100% రిజర్వేషన్లు కల్పించాలని ఏటిఏ జిల్లా కార్యదర్శి జిమ్మా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐలాపురం లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కేంద్రంలో (మధ్యాహ్నం భోజన విరామ సమయంలో) ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కొరకు జీవో నెంబర్ 3 మాదిరిగానే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం శుభసూచకమన్నారు. అదే మాదిరిగా తెలంగాణలో



కూడా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక చట్ట రూపకల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులను ఆదేశించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రప్రభుత్వంపిఆర్సినివెంటనేప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ - 2భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అఫ్‌గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని, అప్ గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని కోరారు. దరఖాస్తు చేసిన జిపిఎఫ్ , టిఎస్ జిఎల్ఐ లోన్లను క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర నాయకులు వజ్జ శ్రీకాంత్, ఎట్టి కృష్ణయ్య, పోలెబోయిన మోహన్ రావు,మల్కంకుమారస్వామి,సూరపల్లినరసింహారావు, కొమరం నరేష్, కోరగట్ల రాజేష్, ఊకే రామస్వామి, పోలెబోయినరవికుమార్,పోలె బోయిన కాంతారావు, మైపతి తిరుమలరావు, తోలెం ప్రశాంత్, ఉండం వీరభద్రం, సుతారి విజయ్, కుంజ రఘు, సోలం పద్మ, కారం సునీత, ఈసం కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కష్టం రుణం తీర్చుకుంటది

- **మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను**
- **ఆర్టీఐ కమీషనర్ పివి శ్రీనివాస్**

**జనసముద్రం న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:ఖమ్మం, మే 24 :**

విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు, జీవితంలో ఆటుపోట్లు, తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన, సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జివి, బిచ్చాల తిరుమలరావు, ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. కానీ నాతో భౌతికంగా విడిపోయిన వ్యక్తులు ఈరోజు ఉండుంటే నాకంటే ఎక్కువ సంతోష పడేవారు. అందులో ముఖ్యులు నూకల నరేష్ రెడ్డి, మా అమ్మ గారు, అదేవిధంగా బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. అభిమానం పొందుటంలో ఉన్న తృప్తిఏపదవితోకానీ,డబ్బుతోకానీవెలకట్టలేనిదన్నారు.



కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. పీవీ శ్రీనివాస్ సహచరిణి సృజన మాట్లాడుతూ.. ఉద్యమం ద్వారా జీవితంలో పడ్డ కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరుతో పలకరించడంతో పాటు 'ఆ చల్లని సముద్ర గర్భం' పాట పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది.
అదేవిధంగా పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు, అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీ న్యూస్ బ్యూరో వెన్నెబొయిన సాంబశివరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లాఅధ్యక్షకార్యదర్శులువనంవెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరావు, కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్, ప్రకృతి వైద్యులు కెవై రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్, కూరపాటి రంగరాజు, కె దిలీప్, యర్రమల్ల శ్రీను, నందగిరి శ్రీను, సాగర్, ఐఎంఏ జిల్లాఅధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, వర్తక సంఘంజిల్లానాయకులుమేళ్లచెరువువెంకటేశ్వరరావు, రైతుసంఘ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, మందుల ఉపేందర్, చక్రవర్తి, జగదీష్, ఐజేయు నాయకులు వేణు, భూపాల్, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆకుల గాంధి, పారా నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ప్రముఖ గాయకులు ఎస్.పాల్, పరకాల అజయ్, విజయ్,పుల్లారావు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా యాత్ర ర్యాలీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.24)**
**జనసముద్రం న్యూస్**

ఉప్పల్ నియోజకవర్గ మీర్పేట్ హెచ్ బీ కాలనీ నాలుగో డివిజన్ ఫేస్ వన్ చౌరస్తాలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం నుండి ఇంద్రనగర్ చౌరస్తా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు మునిగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం ఆపరేషన్



సింధూర్ విజయోత్సవ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్పారెడ్డి,రాష్ట్ర నాయకులు మర్రి మోహన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మరియు మాజీ ఎమ్మెల్యే బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కాశ్మీర్లో భారత పర్యటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేసిన 24 గంటలు గడవకముందే భారత ప్రధానమంత్రి వివిధ దళాధిపతులకు దళపతి లకు మీరు ఏమైనా చేయండి పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలు భారత పర్యటకులను పాసవిక్రంగా హత్య చేసిన ముకురాబాద్లను మట్టి పెట్టాలని ఆదేశించడంతో భారత మిత్ర సేనాది మహిళలు నాయకులు 21 నిమిషాలలోనే భారతం యుద్ధ ట్యాంకులు విమానాలతో వెళ్లి పాకిస్తాన్ ఏడు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి అంతమందించి పాకిస్థాన్ ను భారతం కాళ్లపై మోకరిల్లి విధంగా చేయడం ఎంతో గర్వకారణం అని చెప్పారు.ఉగ్రవాదుల చేతిలో అమరులైన భారత పర్యటకులకు ఆ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వినమ్రంగ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం నుండి బిజెపి రాష్ట్ర జిల్లా డివిజన్ల నుండి ప్రముఖ నాయకులు నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దేముల్ లో ఎల్ఎన్ఆర్ యువసేన అధ్వర్యంలోకంటి వైద్య శిబిరం

**ఎల్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు లోంక నర్సిములు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే 25)**

పెద్దేముల్ గ్రామంలో ఈరోజు అనగా ఆదివారం నాడు గ్రామపంచాయితీ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎల్ఎన్ఆర్ యువసేన అధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచితకంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాండూరు ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడులొంకనర్సిములు ఒక ప్రకటనలో తెలియజేసారు. వైద్య శిబిరంలో పాల్గొనేవారు వారి ఆధార్ కార్డు జిరాక్స్,వారు వాడే మందులు మరియు కుటుంబ సభ్యుల ఫోన్‌నంబర్ తప్పనిసరిగా తీసుకోరావాలని తెలియజేసారు. వైద్య పరీక్షలనంతరం శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ లు చేయించి మందులు ఇచ్చి ఇంటికి పంపించబడును.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు తెలిపారు.

# వైరాలో మెగా జాబ్ మేళా విజయవంతం!

## యువతకు ఉపాధి కల్పన మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.: డిప్యూటీ సీఎం బట్టి

- **మెగా జాబ్ మేళాలో 80కు పైగా ప్రముఖ కంపెనీలు**
- **5వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు**
- **8వేలకుపైగా యువత రిజిస్ట్రేషన్**

**జనసముద్రం న్యూస్,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

శనివారం నాడు వైరాలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి బట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
రాజకీయాలకు అతీతంగా, యువత భవిష్యత్తు కోసం చేపట్టినఈ జాబ్ మేళా ద్వారా ఎన్నో కుటుంబాల్లోఆశలు చిగురించాయని తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు.
ఉద్యోగం ద్వారా స్వయం స్థిరత్వం సాధించాలనే లక్ష్యంతో ప్రతి యువతీ, యువకుడూ తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.
వైరా నియోజకవర్గంలో సమృద్ధిగా సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం కింద రూ.100 కోట్లతో రాజీవ్ కెనాల్ పూర్తి చేశామని సూచించారు.
వైరా చెరువు, కాల్వల పునరుద్ధరణకు రూ.44 కోట్లు మంజూరు చేశామన్నారు.
విద్య, ఉపాధి, సాగు అన్ని రంగాల్లో వైరా అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణ, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కమిషనర్-లక్ష్మి కాంత్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(మే.24) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని లక్ష్మీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా రోడ్లు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.
సర్వేనెంబర్ 25/1 లో పెరుమోళ్ళకుంట నుంచి నాదం చెరువు పోయే ఫీడర్ చానల్ కు జక్క వెంకట్ రెడ్డి అనే బిల్డర్ నీళ్లు పోయే దారిలో 10 ఫీట్ల హైట్ రోడ్డు వేస్తూ రైతులకు ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.దీనిపై ఎన్నిసార్లు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం




జరిగింది.ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తర్వాత పనులు స్పీడుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్‌లోఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని అన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు మంచి చేయాలని తెలిపారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి : ఎంపీఓ వెంకటేశ్వరరావు.



**జనసముద్రం న్యూస్, పినపాక, మే 24.**

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదేశాలతో జలశుద్ధి పథకంలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలను ఆయన స్థానిక సెక్రటరీలతో కలిసి పరిశీలించారు. శనివారం పినపాక మండలం మారేడు గూడెం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ సైతం స్వయంగా ఇంకుడు గుంత తవ్వి వాటి ప్రాధాన్యాత వివరించడంతో ప్రజలు అర్థం చేసుకొని ఇంకుడు గుంతలు తీయడానికి ముందుకు వస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమా మహేష్, బోటుగూడెం సెక్రటరీ జ్యోతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండ్లి వేడుకలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:
ఎదులాపురం మున్సిపాలిటీ,నడిమి తండా నందు బానోత్.బాబు,పద్మ కుమారుడు అవినాష్, లక్ష్మీ పావని ల వివాహ వేడుక కార్యక్రమం వారి స్వగృహం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే పాయం



**జనసముద్రం న్యూస్, పినపాక, మే 24.**

దేశ అభివృద్ధి తరగతి గదుల్లో ఉన్నదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏల్చిరెడ్డిపల్లి గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యాశాఖ వారు నిర్వహిస్తున్న పినపాక, కరకగూడెం మండల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అన్ని స్థాయిలలో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు. విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మెరుగైన బాటలు వేయాలన్నారు. దేశ అభివృద్ధి జరగాలంటే విద్యతోనే సాధ్యమని తెలియజేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులను ఉత్తమంగా అభివృద్ధి వైపు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీఓ, ఎంఈఓ, కరకగూడెం, పినపాక మండల ఉపాధ్యాయులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకోవద్దు : పులి దేవేందర్ ముదిరాజ్

**జనసముద్రం న్యూస్, తాడ్వాయి, మే 24.**



తాడ్వాయి మండల కేంద్రములోని ఇంద్రనగర్ కు చెందిన పెద్ది శృతి మరణ వార్త తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి శృతి చిత్రపటానికి పూలమాల వేసి మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర,ములుగు జిల్లా కమిటీ సభ్యులు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ యువత క్షణికావేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకోని,కన్న తల్లిదండ్రులకు గర్భ శోకం తీసుకురవద్దని, మంచి ఉన్నత విద్యాభ్యసించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చి, సమాజానికి ఆదర్శంగా ఉండాలని, యువత చదువులో పాస్ కావడం ముఖ్యం కాదు జీవితంలో పాస్ కావలి అని తెలిపారు.అనంతరం మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు మెపా ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్య, ఉద్యోగ, సాధికారత కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి , సింగారపు రామకృష్ణ , వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ , ములుగు జిల్లా అధ్యక్షులు బండి రాజు , వెంకటయ్య, ములుగు నియోజక వర్గం అధ్యక్షులు ద్యాగల సలేందర్, రాజేందర్, తాడ్వాయి కుల పెద్దలు కళ్లబోయిన భద్రయ్య, రంగరబోయిన జగదీష్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గంధంపల్లి-కొత్తపేట మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు





**బయ్యారం మండలం ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 24**

మహబూబబాద్‌జిల్లాబయ్యారంమండలంగంధంపల్లి -కొత్తపేట మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు..
స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు...
భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు అభివృద్ధి చేయాలని కోరిన గ్రామస్తులు...
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహాయ సహకారాలతో 10 రోజుల క్రితం కొత్తపేట- గంధంపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధి చేయాలని ఆ వేదికలో విన్నవించుకున్నారు. అందులో భాగమే ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు
అలాగే భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం గంధంపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.
ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి, గోపాల్ ,కారుబోతుల రాంమ్మూర్తిఅన్నపూర్ణ,సురేష్,కడియాలవెంకటరామయ్య,దారరఘుపతి,శివ,రవి,శీను, రాజు, రామయ్య, దుర్గారావు,పుల్లన్న,పుల్లూరిబాలకృష్ణ,చారితదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సత్యసాయి టీడీపీ మహానాడు

- పసుపుమయంగా మారిన జిల్లా టీడీపీ మహానాడు
- కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట
- టిడిపి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కాపాడుకుంటాం
- వైసిపి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగా ఈ మహానాడు
- హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన పెద్ద కమ్మవారి పల్లి రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 24:**

సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించారు.
పుట్టపర్తిలో నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి టీడీపీ మహానాడు పసుపు మయంగా మారింది.ముందుగా టీడీపీ నాయకులు టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.
సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం కప్పలబండ వద్ద నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ,చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా,ఎంపీ పార్థసారథి,పుట్టపర్తి,రాప్తాడు,మడకశిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత,ఎమ్మెస్ రాజు,కందికుంట వెంకట ప్రసాద్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్,డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ ,టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు హజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని భావించి పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఏపీని ముందుకు పోతున్న సిఎం చంద్రబాబు కి కార్యకర్తల సంక్షేమం కనీసం అహర్నిశలు కృషి చేస్తున్నా మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.2024 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చిన్న వయస్సులోనే నాపై ఎంతో బరువు బాధ్యతలు కలిగిన పుట్టపర్తి ఎమ్మెల్యే పదవిని అప్పగించి ఇంతమంది టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను.ఆయన మంచి తనం తో 30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవను గుర్తించి పుట్టపర్తి ఎమ్మెల్యే గా తనను గెలిపించారని అందుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు.వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కలచివేసిన తరవాత అక్కడి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం కుప్ప కూల్చిందని పేర్కొన్నారు.చివరకు అమరావతి రాజధాని మూడుముక్కలు చేశారని గుర్తు చేశారు.
దాంతో మొన్న ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. టిడిపి 163 సీట్లతో అధికారంలోకి రావడం 12500 కోట్లతో పోలవరం నిర్మాణం 15000 కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఏపీని బంగారు రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు.భవిష్యత్తులో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతితోపాటు తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందిన అవకాశం ఉందన్నారు. అయితే గత వైసిపి పాలనలో అక్రమ కేసులుఎదుర్కొన్నకార్యకర్తలకు అండగా నిలుస్తామని ఆ కేసులన్నీ ప్రభుత్వం ద్వారా ఎత్తేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ యువగలం పాదయాత్రతో
యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు.కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు.
టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వం తో రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.
బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితేప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.
అభివృద్ధి అంటే టిడిపి,టిడిపి అంటే అభివృద్ధి అని నిరూపించి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని అన్నారు.అప్పటి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై కక్ష్య సాదింపుల చర్య తో అక్రమ కేసుల్లో ఇరికించి 53 రోజులపాటు జైల్లో పెట్టిన పాపానికి నేడు వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని అన్నారు. కార్యకర్తల త్యాగ ఫలితమే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని ఆయన స్పూర్తితో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కోసం అన్ని విధాలుగా అండగా ఉంటావని హామీ ఇచ్చారు.ఆ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జయంతిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,కూటమి ప్రభుత్వానికి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మరో 32 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని ముఖ్యమంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని మహానాడు వేదిక ద్వారా మాజీ మంత్రిడాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.
అదేవిధంగా జిల్లా మహానాడులో తీర్మానం చేసిన పుట్టపర్తినియోజకవర్గసమస్యలనుఆమోదించారు.
193 చెరువులను రెండు రిజర్వాలను నింపాలని వాటి భూ సేకరణ కోసం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.
పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలను కలిపి మార్చాలని కోరారు.బుక్కపట్నం చెరువు కింద రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.
హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.
వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలం నుంచి కన్వీనర్లు టీడీపీసీనియర్‌నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహానాడు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు.
అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు పెద్ద ఎత్తున భోజన సదుపాయాన్ని ,త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(మే.24) జనసముద్రం న్యూస్**

ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని భక్షిగూడ మరియు కృష్ణనగర్ కాలనీలలో 4.72 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం రోజున ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్,కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి,బుచ్చిరెడ్డి,హరినాథ్ రెడ్డి,భూపాల్ గౌడ్,బాలయ్య గౌడ్, చారి,అంజయ్య గౌడ్,నవీన్ గౌడ్, అమర్ నాథ్ రెడ్డి,డాక్టర్ శ్రీనివాస్ నాయక్, రత్నమాల, ఎల్లప్ప,బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్‌అహ్మద్‌గోరి,కిరణ్‌మరియుకాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# మాది..ప్రజా ప్రభుత్వం..అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం
## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. పాలన సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లిలో తిరుమలాపురం తండా, అజయ్ తండా అర్హులైన లబ్ధిదారులు 14 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. చెరువు మాదారంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల సంచులు అందజేశారు.
ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రైతులు, మహిళలు, యువజనుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు.
గతంలో పదేళ్లు పాలించి కేసీఆర్ లక్ష కోట్ల తో కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రూ. 7 వేల కోట్లతో చేపట్టి 20 శాతం మాత్రమే పనులు చేశారని అన్నారు.
ప్రజలు ఓట్లేసి గెలిపిస్తేనే చట్ట సభలకు పోతున్నామని.. నిరంతరం వారి పక్షాన పని చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి ని కలవలేని దుర్భర పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నిత్యం ప్రజలతో సెక్రటేరియట్ కళకళలాడుతోందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న చింతల అర్చన వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు



**జనసముద్రం న్యూస్,మే.24**
**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల అర్చన వెంకటేశ్వర్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారినీ దర్శించు కోవడం జరిగింది.
ఆయన పెళ్లిరోజు సందర్భంగా దేవస్థానంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారికి వెండి గదలు (చీడీలు) అందజేయడం జరిగింది.

# అధికారుల్లో స్పందన



**జనసముద్రం న్యూస్,మే 24**
**చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**

రెండు రోజుల్లో కొనాగోలు కేంద్రం లో వడ్లు కాలి

సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు
మే 22 గురువారం జనసముద్రం న్యూస్ లో వచ్చిన వార్త కు స్పందించిన అధికారులు నిన్న స్థానిక MRO దగ్గరుండి ఎక్కువమంది హామలి కార్మికులతో కళ్ళల్లో వడ్లు కంట పెట్టించడం జరిగింది. ఈరోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అంబాజీపేట్ కు స్వయంగా వచ్చి పర్యవేక్షించడం జరిగింది. రెండు రోజుల్లో వడ్లు కంట పెట్టి లారీల్లో లోడ్ చెపించడం జరిగింది.
ఈ సందర్భంగా రైతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.
## . టి యు డబ్ల్యూ జె సర్కిల్ అధ్యక్షులు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ గడ్డమీది



**నేరెడ్ మెట్, జనసముద్రం న్యూస్,మే 24**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మల్కాజ్గిరి సర్కిల్ టియుడబ్ల్యూజే అధ్యక్షులు జార్జ్ విల్సన్,ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ గడ్డమీది కోరారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ గాంధీ పార్క్ ప్రాంగణంలో ఉన్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈనెల 31న టి జె ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్, హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచలేదని పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీకి భార్య నిధులు కేటాయించి జర్నలిస్టులకు చేయూతనందిస్తూ మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు అధిక సాయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై సీతకను వేస్తుందని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బద్దల మురళీ కృష్ణ యాదవ్, అక్కల రాజేందర్ గౌడ్, పాండు గౌడ్, చేగుంట నరేష్ బాబు,, సాయి కిరణ్ గౌడ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूज Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram